

# మెడగంటల గోవృషభం కథ

రమణశర్మ

డాక్టర్ గోమయు పేపరు చదవటం పూర్తయ్యేసరికి కాన్ఫరెన్సు హాలంతా చప్పట్లతో దద్దరిల్లి పోయింది. ఆ కాన్ఫరెన్సు 'ప్రత్యామ్నాయ శక్తి ' వనరులమీద జరుగు తోంది. అందులో అతనేమని చదివాడు ? భారతదేశంలో పల్లెలెక్కువ. పల్లెల్లో పశువు లెక్కువ. పశువుల కాకలెక్కువ. పచ్చని పైరులతో కళకళలాడే పల్లెల్లో పశువులకాకలి తీరకపోయే అవకాశంలేదు. తిన్నదాంట్లో కొంతైనా విసర్జించకపోవు. అందులో కార్బన్, హైడ్రోజన్ ఉంటాయి. మీథేన్ శక్తి స్వరూపం కనక మీథేనువులు, వృషభాలు విసర్జించే గోమయం, శక్తి మయం ఆనంద దాయకం, పశుపేడ గాలిని, దాన్నుంచి తీసే యంత్రాలను, ఊరూరా వాడవాడలా పెట్టాలి. అప్పుడు మనం కొనాల్సిన క్రూడ్, ఇవ్వాల్సిన డాలర్స్ తగ్గిపోయి,లోట్లు తగ్గిపోయి ఆర్థికశాఖ పుంజుకుంటుంది. అంటూ డాక్టర్ గోమయ లెక్కలు చూపించాడు. సశాస్త్రీయంగా రుజువు చేసాడు.

మొదట్లో అతని పేరు జె. రామయ ఆపైన డాక్టర్ రామయ డాక్టరేటు ఎద్దుబళ్ల మీద చేసి ప్రతి తిరునాళ్లలోను ఎద్దు బళ్లే దేశ ప్రగతిని లాగేరథాలు అంటూ పింగాణీకొట్లో ఎద్దులగాను స్టాక్ మార్కెట్‌లో హర్షద్ మెహతాలాగానూ కుమ్మేస్తుంటే అతన్ని ఎడ్లరామయ్య అని పిలవసాగారు. అతను ఎంత హడావిడి చేసినా ఎడ్లబళ్ల వాడకం తగ్గలేదు. వాటి శ్రమా తగ్గలేదు. ఎద్దులున్నదే ఎద్దుల్లాగ కష్టపడటానికి అని గ్రహించిన రామయ తన దృష్టిని వాటి మెడమీద వేసే కాడి మీద నుంచి తప్పించి వెనకభాగం నుంచి వచ్చే పేడమీద కేంద్రీరించాడు.

'బయట పడ్తున్న కొత్త జాగాలు' (ఎమర్జింగ్ ఏరియాస్!) అంటూ పరిశోధనా జాగాలను కొన్నింటిలో రీసెర్చికి ధర్మ నిధులను కేటాయించే ప్రభుత్వ శాఖలన్నీ, కొన్నింటిని గుర్తించాయి. అందులో ప్రత్యమ్నా శక్తివనరుల జాగా ఒకటి, ఆజాగాల్లో 'గోబర్ గాస్' ప్లాంటులను నిలబెట్టడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంటే డాక్టర్ ఎ. రామయ అందులో ఉత్సహపడటం మొదలు పెట్టాడు. ఆసమయంలో అతనికి ప్రపంచమంతా గోమయంగా కన్పించసాగింది.

డాక్టర్ రామయ అతని ఉత్సాహం వల్ల కొద్దిరోజుల్లోనే డాక్టర్ గోమయ అన్న కీర్తి సంపాదించాడు.

అతనంత అద్భుతంగా కాన్ఫరెన్సుల తిరునాళ్లలో ఉపన్యసించినా అది మర్నాటి పత్రికల్లో కనీసం సిటీ ఎడిషన్‌లో కూడా రాలేదు. పత్రికలవాళ్లు సాధారణంగా ప్రారంభోత్సవాలకి వచ్చి గవర్నర్‌గారు లేక కలెక్టర్‌గారో విశ్వవిద్యాలయంలో వయసున్పండి ఛాన్సువచ్చినాయనో లేక మరో పెద్దాయనా మాట్లాడాక నిర్వాహకులు పెట్టే తిండితిని వాళ్లిచ్చిన బాగ్‌లు బ్రీఫ్‌లు తీసుకొని వాళ్లకి వచ్చిన ఆహ్వానాలను మాత్రమే దగ్గర పెట్టుకుని వాళ్ళుమాత్రం మరోచోట పెట్టుకొని వార్తలు వండుతూ ఉంటారు. ఆహ్వానంలో పేర్లున్న వాళ్లు అవాంతర కారణాలవల్ల రాలేకపోయినా పత్రికల వాళ్లు అచ్చులో పేరున్న వాళ్లే ప్రారంభంచేసినట్టు గట్రా వ్రాసేస్తూ ఉంటారంటే ఆ తప్పు నిర్వాహకులదే కాని వాళ్లది కాదు కదా! ఏమైనా నిజంగా సంచలనాత్మకమైన పేపర్లెవరైనా ఆ తరువాత చదివినా ప్రయోజనం ఉండదు. జ్ఞానం పంచిపెట్టాల్సినవాళ్లు పంచిపెట్టేసి చెక్కేస్తారు. నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికారులకి తీసుకోవలసిన వేరే నిర్ణయాలుంటాయి కనక "మీ రికమెండేషన్లు మాకు కాన్ఫరెన్సు అయ్యాక పంపండి" అంటూ వెళ్లి పోతారు. పేపర్లవారు న్యూస్ వేయరు.

డాక్టర్ గోమయ చదివిన పేపర్లోని సంచలనాత్మకమైన పరిశీలన ఏమిటంటే ఒకొక్క పశువు రోజుకి సగటున 12 కేజీల పేడ వేస్తుందన్నది. ఓ వెయ్యి గడపలున్న పల్లెల్లో సగటున 250 పశువు లుంటాయని ఫీల్డ్ సర్వే ద్వారా తేల్చాడు. అంటే గడపకి సగటున 3కేజీల పేడ లభ్యం అవుతుందన్నాడు. పేడ నుంచిలభ్యమయ్యే శక్తి లెక్క కట్టాడు. ఊళ్లో విద్యుత్ కనీస అవసరాలు లెక్క కట్టాడు. లంక మేతకి వేసిన పేడకి చెల్లు అన్నాడు. ముగింపు సభలో దీన్ని రికమండేషన్ల లో వ్రాయించాడు పోట్లాడి.

"మీ తట్టలో పేడే మీ పెట్టెలో పైడి "లాంటి స్లోగన్సు కూడా సూచించాడు. ఏమైనా ఈసారి ముగింపు రోజున ఇచ్చే 'హైటీ'కి వచ్చిన పత్రికతో



## అతి వృద్ధుడైన వలసదారు

రష్యాలోని వాళ్లంతా కమ్యూనిజాన్ని ప్రేమిస్తారని మన కమ్యూనిష్టులు నమ్ముతారు కాని అది నిజం కాదని జినోల్లి జిమిన్ అనే రష్యన్ నిరూపించాడు. అమెరికాకి వలస వెళ్లాలని ఇతను ఎంత కాలంనించో ఉవ్విళ్లూరాడు కాని, రష్యా ప్రభుత్వం అందుకు అనుమతించక పోగా ఇతని మీద ఓ కన్ను వేసి ఉంచింది.

1917లోని రష్యన్ రెవల్యూషన్ ఇతనికి గుర్తే. పిల్లలని చలినుంచి రక్షించడానికి దినపత్రిక చుట్టిన సంఘటనలు ఇతను ఆ తర్వాతే చూశాడు. ప్రజలు ఆకలితో మలమల మాడటం, నిత్యావసర వస్తువులకి క్యూల్లో గంటల తరబడి నిలబడటం కూడా రష్యాలో కమ్యూనిజం వచ్చాకే చూశాడు. ఇలాంటి సంఘటనలు ఇతన్ని అమెరికాకి వలస వెళ్లడానికి ప్రేరేపించాయి. రష్యా చితికిపోయాక తన 109వ ఏట - 1996లో తన 66ఏళ్ల కూతురు, 67ఏళ్ల అల్లుడు, 30 ఏళ్ల మనవరాలు కలిసి 18 గంటలు విమాన ప్రయాణం చేసి ఓరెగాన్ రాష్ట్రంలోని కోర్‌పాలిస్ అనే ఊరికి చేరుకున్నాడు. దాంతో అమెరికాకి వలస వచ్చిన వారిలో అతివృద్ధు డయ్యాడు జిమిన్.

1885లో సైబీరియాలోని ఓ చిన్ని గ్రామంలో పుట్టిన ఇతని తండ్రి జార్ చక్రవర్తి దగ్గర సైనికుడిగా పనిచేసేవాడు. 1955లో ఇతని భార్య మరణించింది.

యం.లిపి

వాళ్లు "పల్లెల్లో ఇక ఉండబోని పవర్‌కట్లు" అనే శీర్షిక న్యూస్ ప్రచురించారు.

పల్లెల్లో జనాలు ఇలాంటి వార్తలు ఇని విని విసిగెత్తి పోయి ఉండి "మాకంటే మాకు" అంటూ ఎవరూ ముందుకు రాలేదు. అప్పుడు డాక్టర్ గోమయతను "మెడగంటలు'అనే పల్లెని పెంచుకోబోతున్నట్లు అక్కడ తన పర్యవేక్షణలో పశుపేడ- గాలి మొక్కని నాటు కొమ్మని ప్రకటనలిచ్చాడు. అయనా పల్లె, మెడలోగంట కట్టించుకోలేదు.

అప్పుడు గోమయ ప్రభుత్వానికి గోబర్ గాస్ యొక్క పైలట్ ప్లాంట్‌ని, మెడ గంటలు అనే పల్లెలోపెట్టడానికికావలసిన సొమ్ము శాంక్షన్ చెయ్యమంటూ ఒకప్రపోజల్ పెట్టాడు. మార్చ చివరకి రావటంతో కంగారు పడిన ఒక ప్రభుత్వ సంస్థ తన మిగిలిన ధర్మ నిధుల్నిధర్మం చేసింది. సంస్థలు మార్చి చివరికి బొక్కసాలు ఖాళీ చేసుకోక పోతేకొత్తఆర్థి సంత్సరంలో ప్రభుత్వం ఆసంస్థకిచ్చే గ్రాంటూ, దాన్తోపాటు దాని దర్జా తగ్గించేస్తుంది. ఆ విధంగా డాక్టర్ గోమయం మెడగంటలు అనపే పల్లెను దత్తతకి తీసుకున్నాడు.

మెడగంటల్ని దత్తత తీసుకోడానికి రెండు ముఖ్య కారణాలున్నాయి. ఒకటి అది అతను పనిచేస్తున్న ఇన్‌స్టిట్యూట్‌కి 20 కి.మీ దూరంలో ఉంది. రెండు అతను తన పరిశోధనలకి గాను అద్దెకి తెచ్చుకున్న రెండు ఎడ్లూ ఊరికి చెందినవే. ఎడ్ల బళ్ల మీద పరిశోధనలు కూడా ఆఎడ్లమీదే చేసాడు. పేడగల పరిశోదనకూడ వాటి మీదే చేస్తున్నాడు. అతను రెండు పరిశోధనల్ని విపరీతమైన అనురాగంతోను అంకిత భంతోనూ చేసాడు. కాని ఎడ్లు మాత్రం మొదటి పరిశోధనలో మొరాయించేవి. ఆపరిశోధనలో అవి బరువులున్న బళ్లు లాగాల్స వచ్చేది. రెండో పరిశోధనలో అవి వాటికి బాగ నచ్చింది. అవి చెయ్యాల్సిందల్లా తినడం, తట్టలకొద్దీ పేడ వెయ్యటం, ఆ ఇన్‌స్టిట్యూట్‌లో దుబ్బులా ఎక్కడైనా గడ్డి మొలిస్తే సజీవ గడ్డి కోత(మేత) యంత్రాల్లా పనిచేయటానికి ఆ స్థలాల్లో విహరించటం మాత్రమే అవి చేయాల్సిన పని.


ఆమెడ గంటల ఎడ్లకి ఓ నడివయస్సు బాదరాబందీలేని విధవరాలు యజమాని. ఆమెది మెడగంటలపల్లె ఆఎడ్ల సంరక్షణ కోసం వాటితోపాటు ఆమె రామయ పరిశోధనాలయంకి వచ్చింది. ఆ ఆవరణలో ఆమె పశువులతో పాటు యధేచ్ఛగా సంచరించేది. ఆమె కొసం ఓ చిన్న పాక వేయించాడు రామయ. దాని చుట్టూ ఓ చిన్న కంచె వేసుకొని అక్కడే ఉండి పోయిందామె. ఆమెపేరు మాలచ్మి. మాలచ్మి ఆ సంస్థపెరటి మూలకి మహాలక్ష్మిలాగా అమరింది. రామయ పేడ-గాలి పరిశోధనలు మొదలు పెట్టాక ఆ పరిశోధనా సంస్థ రామయకి తన పెరటిమూల ఓ చవక (లోకాస్ట్) మిద్దే (బిర్టింగ్)కట్టించి ఇచ్చింది. ఆభాగం మిగతా భాగానికి దూరంగాను వెలివేసి నట్టు ఉండేది.

రామయకి అందరి కంటే ఓ గంట ముందరే వచ్చి, అందరూ వెళ్లిన రెండు గంటలదాకా ఉండటం అలవాటు. దానివల్లే అతను ఫాథర్‌ఆఫ్ హండ్రెడ్ పేపర్సుగా పది సంవత్సరాల్లోనే పేరుతెచ్చుకున్నాడు. అతనెప్పుడూ అతని లోకంలో ఉండేవాడు.

ఓరోజు చివరిసారి పేడ తొట్ట ఎత్తి పెట్టినమాలచ్మి తను ఏర్పరుచుకొన్న మరుగు చాటున, అందరూ ఇళ్లకి వెళ్లి పోయారన్న ధైర్యతో తీరుబడిగా తానాలాడసాగింది. అప్పటికింకా పూర్తిగా చీకటి పడలేదు. రామయ గదిలో గోబర్ గాస్‌తో వెలిగే దీపం ఇంకా వెలగలేదు. పేడకుప్పలమీది దోమలు ఝుమ్మంటూ లోపలికి వస్తుంటే కిటికీలు వేద్దామని అక్కడకి వచ్చిన రామయకి స్నానం చేస్తున్న మాలచ్మి కనిపించింది. అప్పటకింకా వెలుగు పోలేదు. ఆమె ఏర్పరచుకొన్న మరుగు, నేల మిది మనుష్యులనుంచే మరుగు కాని మేడ మీద రామయకిగాని ఆకాశలోని పక్షులకిగాని ఏమా మరుగుపరచటంలేదు. రామయ దోమలుకుడ్తున్న ఆస్నానవిన్యాసాలు గమనిస్తూ నిలబడి పోయాడు. గోవులకంటే ఎక్కువ ఆకర్షణీయమైన వాటిలో ప్రౌఢగోపికలుండ వచ్చునని మాలచ్మి అటువంటి వారిలో ఒకతె అని అతను తెలుసు కున్నాడు ఆరోజు.

మర్నాడు తన కుర్చీని కిటికీ పక్కకి టేబుల్‌నిదాని ఎదురుగా మార్చుకొన్నాడు. తానాలడటానికి వచ్చిన మాలచ్మికి కిటికీ పక్కన రామయ తలకాయ కనిపించినా, "వెర్రిగోవులాంటి రామయ"ఉనికి లెక్కచేయక కార్యక్రమం మొదలెట్టింది. కాని ఎందుకైనా మంచిదని కిటికీ ?కేసి చూడసాగింది. చెంబుకి చెంబుకిమధ్య. ఆమె, తననే దీక్షగా చూస్తున్న రామయని హఠాత్తుగా స్నానం ముగించి నిర్భయంగా నిలబడి నప్పుడు గమనిచింది. సగ్గు పడింది. కంగారు పడింది.

కాని ఆమరుసటి సారి సిగ్గుపడలేదు కంగారు పడలేదు తీరుబడిగా చిరునవ్వు నవ్వింది.రామయ కూడా ధైర్యంగా నవ్వాడు. అక్కడ్నుంచి ఎవరూ రాకముందు, అందరువెళ్లి పోయాక రామయ గదికి వెళ్లటం , బల్లకింద వంగి ఊడవటం, కింద పడ్డ వస్తువులు బల్లమీద పెట్టటం, టీ కలిపి ఇవ్వటం లాంటి పనులలో దగ్గరైంది. అతని బట్టలు గోమయ గంధం వెదజల్ల సాగాయి. పైలట్ ప్లాట్ ఎక్కడ పెట్టాలా అని గోమయ ఆలోచిస్తున్నప్పుడు "మా మెడ గంటలో పెడ్తేపోలా" అని గట్టిగా సిఫార్సు. చేసింది మాలచ్మి. మెడ గంటల్ని రామయ ఎంచుకోవటానికి ముఖ్యమెన కారణం అది. కాని మాలచ్మి రికమండేషన్ అనేది ఎకడమిక్ ఆర్గ్యుమెంట్ అవదు కనక అది తన పరిశోధన సంస్థకి దగ్గర అని, అది రూరల్ ఏరియా అని అక్కడ 1 వంద పశువులున్నాయని కొద్దిగానే అయినా డబ్బు పెట్టగల రైతులున్నారని, అక్కడ తన ప్లాంట్‌పెడ్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని గాంధీగారు పైలోకాల నుంచి ఆశీర్వదిస్తారని ఆ



పల్లె 21వ శతాబ్దంలోకి రాకెట్టులా దూసుకు పోతుందని కారణాలు చెప్పుకున్నాడు. ప్రభుత్వం డబ్బు మంజూరు చేసింది.

ప్రాజెక్టు పెట్టడం శాంక్షన్ చేయించు కొన్నంత సులభంగాదని డాక్టర్ గోమయకి అర్థమైపోయింది. మెడగంటల పల్లెలో జనాలు కలిసి రాలేదు. ఎవరెవరు ఎంతెంత పేడలుతోలించాలి. "ఎవరు ఎన్ని బల్బులు పెట్టుకోవచ్చు అన్న విషయాల్లో భిన్నభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. అందులోఏకత్వం ఏమిటంటే ఇచ్చేచోట తమది తక్కువవాటా అని, పుచ్చుకొనే చోట తమది ఎక్కువ వాటా అని అనటందానికి రకరకాల కారణాలు చెప్పగల తెలివి తేటలు ఆ ఊళ్లో అందరికి ఉన్నాయి.

డాక్టర్ గోమయ విధిలేక ఆ ప్లాంటుని మూడు ముక్కలు చేసి ఓటిరెడ్డింట్లోను ఓటి చౌదరింట్లోను మూడోది నాయుడి ఇంట్లోను ఏర్పాటు చేసాడు. వీళ్లముగ్గురికికనీసం ఒకొక్కరికి ఆ రేడు పశువులున్నాయని పైగా వీరు ఇతర్ల నుంచి పేడకొనగల స్తోమత కలవారని అని నమ్మి నమ్మబల్కి అల్లా చేసాడు.

వాటి నిర్మాణం పూర్తయిన నెలరోజులికి అవి దక్షత (ఎఫిషెన్సీ) తో పని చేయడం లేదని గుర్తించారందరు. గోమయ ఒప్పుకోక తప్పలేదు. సరైనంత పేడ లేక డిజైన్ ఫెయిల్ అయిందని గుర్తించాడు. ఒకొక్క పశువు12 కేజీల పేడ వెస్తాయన్న అంచనా ప్రకారం అవి డిజైన్ చేయబడ్డాయి. కాని మెడగంటల పల్లెలో గోవులు రోజుకి తల ఒక్కింటికి 4 కేజీల పేడ వేస్తున్నట్టుగా తేలింది.

తన ఎడ్లు రోజుకి 12 కేజీల పేడ వేస్తున్నాయంటే దానికి కారణం ఏమటో తెలుసుకోవాల్సిన పరిస్థితి గోమయానికి కలిగింది.

మాలచ్మిని అడిగాడు ఎడ్లుపేడ ఎప్పుడెప్పుడు వేస్తాయని.

ఆఫీను తెరిచేముందు కాఫీ బ్రేకు సమయంలోను లంచ్ సమయంలోను టీ బ్రేకు సమయంలోను, ఆఫీసు మూసే టైములోను వేస్తాయని లంచ్ సమయంలో తల ఒక్కింటికి 3నుంచి 5 కేజీల గోమయం లభ్యం కాగా మిగిలిన సమయంలో 1 1/2 నుంచి 2 1/2 కేజీల బుకోపిటీ లభ్యం అవుతోందని తెలిసింది.ఆ సమయంలో మాలచ్మి వాటి వెనక తట్టలు పెడ్తుంది. అవి పేడ వేస్తాయి. తట్టకి సజెషన్ ఇస్తుంది. ఆసైకలాజికల్ సజెషన్స్‌కి అవి పేడ వేస్తాయి. అని ఊహించాడు. అతను మరో రెండు సార్లు ఎక్కువగా తట్ట పెట్టించి చూసాడు. కా అవి పేడ వెయ్యలేద. ఒకచోట నిలబడ తట్టల్ ఫుట్ బాలాడాయి.

గోమయకి మాలచ్ మరో విషయం గుర్ చేసింది.ఆఫీసు మొదల పెట్టే ముందర, మూసే సమయం లో కాఫీ, లంచ్ బ్రేకుల్లోను ఆ ఆఫీసుల్ గంట కొట్టే అలవాటుంది అల్లా చేస్తే ఏస్తాయేమె అంది. తట్టపెట్ట కుండ గంటలు మరోరెండుసార్ల కొట్టిచూసారు. ఎడ్ల ససేమిరా అన్నాయి.

డాక్టర్ గోమయకి జ్ఞానోదయం కలిగింది. వాటి వెనుక భాగంలో తట్టలు పెట్టి గంటలు కొట్టించాడు. అవి వెంటనే కొద్దిగానే అయినా పేడవేసాయి!

వెంటనే గోమయ "బుల్స్ ఎండ్‌టాయిలెట్ ట్రయినింగ్" అనే విషయం మీద పరిశోధనా వ్యాసం వ్రాసి అంతర్జాతీయ మానసిక విజ్ఞాన శాస్త్రజ్ఞుల సమావేశానికి పంపించాడు.

మెడగంటలపల్లె గోవులు తట్టలో, గంటలకి ముగ్ధులై పేడవేయలేదు. మాకు పేడనుంచి ఇంధవాయువూ రాలేదు. పూర్వంలా పిడకలూ రాలేదు. అటూ రెడ్డి, చౌదరి నాయుడు డాక్టర్ గోమయ పరిశోధనలమీద విరుచుకు పడ్డారు. ఏమాత్రం గౌరవం లేకుండా అల్లా విరుచుకు పడ్డప్పుడు ఓసారి విదేశీ శాస్త్రజ్ఞులు ఉండి రామయకి తలకొట్టేసినట్టయింది.

మెడ గంటలపల్లెలో గోవుల మెడలకి గంటలు కట్టించాడు చివరి ప్రయత్నంగా పూర్వం కంటే ఊళ్లో గొడవలెక్కువయ్యాయి. పూర్వం ఎవరి గొడ్డయినా పొలంలో పడ్తే దాని అదృష్టం బాగుంటే కాస్త మేయగలిగేది.

ఇప్పుడు ఆ అవకాశం పోయింది. ఓరోజు జౌదరిగారి గొడ్లు రెడ్డిపొలంలో పడ్డాయి. అవిఅటూ ఇటూ ముచ్చటగా తిరుగుతుంటే మెళ్లో గంటలు గణగణమని సంగీతంలా శబ్దం చేసాయి. అప్పుడే ఎండకి నిద్ర మాగన్నుగా పట్టి నిద్రపోతున్న పాలేరుకి నిద్రాభంగమై కోపంగా లేచడు. పరాయివాడి గొడ్లు తన యజమాని పొలంలో పడ్డటుగా గ్రహించి కర్రపుచ్చుకుని వాటి తట్టులేచేట్టు కొట్టాడు. పశువుల దగ్గర పొలాల దగ్గర గొడవలు అంతటి తోమసమసిపోవు. పైగా ఇది పొలంలో పశువుల గొడవ ఊళ్లో గద్దలాడే దాకా (చూడుడు స్వామి నవలిక) గొడవైపోయింది. పశువులు పూర్వం పాటి పేడకూడా వెయ్యడం మానేసాయి.

వెంటనే చదువు కోని మాలచ్మికి పశువులు తినేతిండికి అవి వేసేపేడకి అవినాభావ సంబంధం ఉందని అర్ధమైపోయింది. ఇక్కడ పశువులు మనుగుడువు పెళ్ల కొడుకుల్లా తిని తొంగుంటున్నాయి, ఏమాత్రం కలాపోసన లేకుండా, పల్లెల్లో అంతా పోసనలేని శ్రమ. అవి పేడెక్కడేస్తాయి. తిన కుండా.


"అయ్యగారూ! పల్లెల్లో పసూలకి తిండి మనపెబుత్వ సొంస్తల్లోలా ఉండదండి. అందుకని తల పట్టుకొని కూర్చున్నప్పుడు, ఆ తలని తన మెత్తని రొమ్ములకి నొక్కుకుంటూ! అతనికి ఆ క్రితం రోజు జరిగిన చందన చర్చ గుర్తుకు వచ్చింది.

"అంటే? అంతేనా?" ఆశ్చర్యపోయాడు. లాబుల్లో టిష్యూకల్చర్‌లో పెంచిన చందనం చెట్లుపెరగవన్నమాట. ఇక్కడ శాస్త్రజ్ఞులు పెంచిన చందనం చెట్లు ఏపుగా పెరిగాయంటే కారణం టిష్యూ కల్చరై ఉండదు. వాటికినీరు ఎరువు శ్రద్ధగా చూస్తూ కంటికి రెప్పలా కాపాడటం అయి ఉంటుంది. ఆశ్రద్ధచూపిస్తే అడవి మొక్క కూడా ఏపుగా పెరుగుతుందేమో!

డాక్టర్ గోమయఫోన్ తీసుకొని "ఈవాళ ఒకచందనపు మొక్కకొని కొద్ది సంవత్సరాల్లో లక్షాధికారిని అయిపోయే స్కీములో నేను మొక్కలు కొనను" అని చెప్పాడు.

P

## చిట్కా



వేసవిలో అన్నం
తరచు మిగిలి
పోతుంటుంది కదా.
మండే ఎండలో ఆ
అన్నాన్ని ఎండపెట్టండి.
వచ్చే వానాకాలంలో
చక్కగా నూనెలో
వేయించి ఉప్పు కారం
జల్లుకుంటే,
చిరుతిండికి
పనికివస్తుంది.